# పట్టు

'మహేంద్ర'



పడగ నీడలో తెలిసుండి పడుకున్న వాడిలాగ పరీక్షలయ్యేదాకా వణుకుతూనే వున్నాడు ఫణీంద్ర.

ఒకో ప్రశ్నా ఒకో కట్టులా వున్న పేపర్లు కట్లపాముల్లా కనబడ్డాయి కానీ శ్రద్ధాళువవడంచేత ఆఖరి పరీక్ష వ్రాయగానే పాముకాటునుంచి తప్పించుకున్న పరమ అదృష్టవంతుడిలా పరవశించాడు.

గాలిలో ఆరిపోబోయే వత్తిని చేతులే చిమ్నీగాచేసి కాపాడినట్టు తల్లి విశాలాక్షి తన నింతవాణ్ణి చేసింది.

తండ్రి వుండి లేనివాడే అయ్యాడు తను.

పదిహేనేళ్లుగా ఒకరి ముఖం వొకరు చూసుకోకుండా వూళ్ళోవాళ్ళకి లోకువై, తనని నలుగురిలో ఠీవిగా నడవాల్సిన అర్హత లేకుండా చేశారు.

దీనికంతకీ కారణం ఆయనా, ఆయన విపరీత స్త్రీలోలత్వం.

పౌరుషవంతురాలవడంచేత చెప్పి, విసిగి లాభమేం లేదని తనని తీసుకుని ఆనాడే విడిపోయింది ఆమె.

ఆ కక్షతో తానుంచుకున్న యువతిని, తన వయసులో మూడోవంతున్న కానికులందానిని పెళ్ళాడాడు ఇప్పటికి పిల్లల్ని కంటున్నాడు. తన ఆస్తిని వాళ్ళకి రాసేశాడు

'అయినా బెదరక నిబ్బరంతో నెట్టుకొస్తోంది అమ్మ ఆమె కెంతైనా ఋణపడి వుంటాను నేను. బి.యిడి ట్రైనింగై టీచరై అమ్మ కష్టాలు దూరం చెయ్యాలి. మరోసారి ప్రతిజ్ఞ చేసుకున్నాడు ఫణీంద్ర.

సామాన్యంగా వ్యభిచారంచేసే పురుషుణ్ణి రసికుడిగా సమర్థించేవాళ్ళని అతను క్షమించడు. అదే ఆడదైతే ఎంతగానో లోకువచేసి దిక్కులేని చావు

చచ్చేలా శపిస్తుంది, దిగజారుస్తుంది. అలాంటి వాళ్ళని ఒకేలా శిక్షిస్తేనే ఈ భేదం పోతుంది' వాదిస్తుంటాడు ఫణీంద్ర.

కారాగారంలాంటి కాలేజీని, పుస్తక పర్వాల విషపరిష్వంగాన్ని వో మూణ్ణెల్ల పాటు విడిపించుకున్నానని మురిసి పోతున్నాడు.

విహారాలకి సిటీలు తిరిగేంత ఆర్థిక స్తోమత లేక హాయిగా గడిపేందుకు ప్రతి ఫలం ఆశించని బంధువుల ఇల్లు ఏదీ ? ఆలోచిస్తున్న అతనికి పోస్టుమేన్ ఇచ్చిన ఉత్తరం జవాబయ్యింది.

చిన్న మేనమామ శ్రీనివాసరావు "స్పాటు వేల్యుయేషన్‌కి హైదరాబాదు వెడుతున్నాను. అత్తయ్యకి తోడుగా నువ్వు రాకతప్పదు." అదీ సారాంశంగా రాశాడు.

'అమ్మా. పదిహేను రోజులదాకా రానమ్మా. నీకంతగా చూడాలనిపిస్తే వుత్తరం వ్రాయి. వెళ్లొస్తా' చెప్పి బయల్దేరాడు. విశాలాక్షి కొడుకుని దీవించింది

మరో ఆరు గంటల్లో మామయ్య వూళ్ళో దిగాడు ఫణీంద్ర.

అది ఏజన్సీ ప్రాంతం. చుట్టూ కొండలూ, పెద్దపెద్ద చెట్లూ, ఎంతగా ఎండకాస్తున్నా చల్లగా వీస్తున్న గాలి అతనికెంతో తృప్తినిచ్చాయి

'ఫణీ ఈ యాభై నీదగ్గరుంచు. షికారుకి మరీ అడవిలోకి పోకు పులీ పుట్రా వుంటాయి'. అన్నిటికీ తలుపుతూ మామయ్యని బస్సెక్కించడానికి కూడా అనుసరించాడు

అటుగా వచ్చిన కొలీగ్ రజనీష్‌కి పరిచయం చేశాడు వయసులో ఇద్దరికీ పెద్ద తేడాలేకపోవడంతో ఇట్టే కలిసి పోయారు.

శ్రీనివాసరావుకి వీడ్కోలిచ్చి, ఇద్దరూ వూళ్ళోకి బయలుదేరారు.

రజనీష్ కలుపుగోలు మనిషి చొరవ గల బ్రహ్మచారి. తన మిత్రుల్ని పరిచయం చేశాడు ఫణీంద్రకి. కొత్త లేకుండా చేశాడు

పరీక్షలన్నాళ్ళూ ఎక్కడ దాక్కుందో నిద్రాకామిని తన కౌగిల్లో బలంగా బంధించింది ఫణీంద్రని.

అత్తయ్య విమల లేపి గుర్తుచేస్తేనే, కాఫీ, భోజనం. మిగిలిన కాలంలో మంచం వదల్లేదు.

నాలుగో నాటికి బద్ధకం వదలి కుంభ కర్ణుడని ఆమె ఇచ్చిన బిరుదుని భరించ లేక మళ్ళీ లోకంలో ప్రవేశించాడు.

మామయ్య పిల్లలు చేసే అల్లరితప్ప అంత విశాల భవనంలో మరెవరి అలికిడీ జాడా లేకపోవడం ఆశ్చర్యంవేసింది.

వూరికి చివరగా వెలివేసినట్టు, హద్దులు నిర్ణయించుకున్న రెండు శత్రుదేశాల్లా వూరికీ ఇంటికీ మధ్య ప్రహారీగోడ

ఎటు చూసినా పూలమొక్కలు.

భవనానికి కుడివైపుభాగంలో నాలుగు

గదుల్లో వుంటున్న వీళ్ళు తప్ప మధ్య పోర్షన్, ఎడమ్రపక్క మరి ఎవరూ లేరా ?

వచ్చిన సందేహాన్ని అత్తయ్యకి చెప్పాడు.

"లేకేం. ఇంటి యజమానురాలు. గాయత్రీదేవి, ఆమె కూతురు నాగమణి వున్నారు. వాళ్ళు ఎవరికీ కనబడరు" చెప్పి వెళ్ళిపోబోయింది.

"యజమాని ?"

"లేరు ఇంకేం అడక్కు. అదో పెద్ద కథ" నెమ్మదిగా చెప్పి తన పనిలో వుండిపోయింది.

ఆ యిద్దర్లో వొక్కరైనా కనబడతా రేమోనని ప్రయత్నించాడు. ఫలితం దక్కలేదు ఫణీంద్రకి కుతూహలం పెరిగిపోతుంది.

ఆ సాయంత్రం రజనీషుని తీసికొని వూరికి దూరంగా షికారుకని లాక్కొని పోయి తన పస్పెన్సు గురించి అడిగాడు

రజనీషు ఫక్కున నవ్వి, "అనుకుం టూనేవున్నా. అడిగేశావు గురూ. చెప్పక తప్పుతుందా" చుట్టూ చూసి బండమీద కూచున్నాక కథనం మొదలు పెట్టాడు.

"రమానందరావు చౌదరి అని జమీం దారు వుండేవారు. ఆయన ఏకైక కుమార్తె సావిత్రీదేవికి రాసిఇచ్చిన భవనాల్లో మీరున్న ఇల్లొకటి. ఆమె మీ ఇంటి యజమానురాలు గాయత్రీదేవిని కని చనిపోయింది. ఆమె భర్తకి పిచ్చెక్కి ఎటో వెళ్ళిపోయాడు. జమీందారుకి మరో కుమారుడు గజా నందరావు చౌదరి పరమ దుర్మార్గుడు తండ్రిచేత వీలునామా బలవంతాన రాయించాడు ఫలితంగా గాయత్రికి ఆ ఇల్లు, నాలుగెకరాల పొలంతప్ప ఏమీ మిగల్లేదు. ముసలాయన ఒక బ్యాంక్ ఎకౌంటు ఆమెకి చెందేలా చేసిపోయాడు అది తెలిసి గాయత్రిని డ్రాచేసి ఇవ్వమని బెదిరించాడు ఒప్పుకోని కారణంగా ఆమె భర్త అడివిలో దారుణంగా చంపబడ్డాడు అప్పటికి ఆమె గర్భవతి నాగమణిని కన్నతరువాత ఆమె భర్త హత్యగురించి కేసు పెట్టింది. కాని సాక్ష్యదారుల లేక, చౌదరిపెట్టిన లంచాలకి కక్కుర్తిపడి కేసు కొట్టించేశారు పోలీసుడిపార్టుమెంటు వారు.

పారెస్టు రేంజరుగా సుజనరావువచ్చి మిరుంటున్న వాటాలో అద్దెకుండేవాడు వయసులో వున్న గాయత్రిని తేలిగ్గా వలలో వేసుకున్నాడు. సుజనరావు భార్య భర్తతో వాదించి, వాదించి తన కన్యాయం చేస్తున్నాడని పుట్టింటికి వెళ్ళిపోయి విడాకు లిచ్చేసింది. గజానందరావు సుజనరావుని బదిలీచేయించేశాడు అతడు గాయత్రిని తీసుకుని వెళ్ళిపోయాడు. వూళ్ళో తన పరువు గంగలో కలిపేస్తోందని కోపగించి సుజనరావుపై కలప దొంగరవాణా కేసులో ఇరికించి ఉద్యోగంవించి సస్పెండు చేయించాడు. గాయత్రి పొలం చూసు

కుంటూ వుండిపోయిన సుజనరావుని పులి గాయపరిచిందట. ఎంతవరకు నిజమో? అస్పత్రిలో చచ్చిపోయాడు. గాయత్రిని, ఆమె కూతుర్ని వెలివేసినట్టు వూళ్ళో ఎవరూ దేనికీ పిలవరు. బళ్ళో చదివి నంతకాలం నాగమణిని ఏడిపించేవారు. ఆమె మధ్యలో చదువుమానేసింది. నాలు గైదుసార్లు పెళ్ళిచేద్దామని ప్రయత్నిం చింది. కాని చౌదరికి భయపడి వెనక్కి వెళ్ళిపోతున్నారు. ఆ బెంగతో వాళ్ళు కుమిలిపోతున్నారు.

"ఏం గురూ. అలా అయిపోయావేం? నువ్వు చాలా అప్సెట్టయినట్టున్నావు అవునా?" అంటూ సున్నితంగా ఫణీంద్ర పొట్టలో పొడిచాడు.

పరధ్యానం నుంచి తేరుకొని "రజనీ! తల్లి చేసిన పాపానికి శిక్ష నాగమణి ఎందు కనుభవించాలి ఇ దన్యాయం" అంటూ అతని చెయ్యిపట్టుకు వూపే స్తున్నాడు ఆవేశంగా ఫణీంద్ర.

"పతితగా ముద్రపడిన స్త్రీ సంఘానికి లోకువ. ఆమె కూతుర్నీ అదే దృష్టితో చూస్తుంది. అది వాళ్ళ దురదృష్టం." నవ్వుతూనే సూటిగా చెప్పాడు రజని.

"మన యువతరం ఈ పద్ధతి నెదిరించి వాళ్ళ బాధ పోగొట్టాలి" వేదనతో అన్నాడు ఫణీంద్ర.

"గురూ నువ్వే ఆ పని ప్రారంభించ కూడదూ. విష్ యూ బెస్టాఫ్ లక్." తనవైపు సీరియస్‌గా చూస్తున్న అతనిని "చీకటి పడుతోంది. నడు" బయల్దేర దీశాడు

మధనపడుతున్న మనస్సుతో ఇంటికి చేరుకున్న ఫణీంద్ర భోజనంచేసి పడు కున్నా నిదురపట్టలేదు.


పండు వెన్నెల, విండు తలపులు. తోటలో తిరిగివద్దామని లేచి ముందుకు నడిచాడు లైనుగావేసిన పూలమొక్కలు ఒకే ఎత్తులో వుండి డ్రిల్లుచేస్తున్న కాన్వెంటు పిల్లల్లా ముచ్చటేస్తున్నై.

నాగమణి రూపాన్ని, ఆమె వ్యధని వూహించుకుంటూ తల్లివలన ఆమెకీ, తండ్రివలన తనకీ జరుగుతున్న అన్యా యానికి సంఘాన్ని తిట్టుకుంటూ, దైవాన్ని నిందిస్తూపోతున్న ఫణీంద్ర నూతిగట్టుమీద జుట్టు విరబోసుకుని కూర్చున్న పడుచుని చూడగానే బిగుసుకు పోయాడు.

ఆమె నా గ మ ణి కాదు గదా! దెయ్యమా?

ఇంత రాత్రివేళ వొంటరిగా ఇక్కడ కూర్చునే అవసరమేంటి?

తళతళలాడే పాదాలు, నీలాల కురు లతో ఆడుకునే అమృత కిరణుడు, గాలికి జీరాడుతున్న తెల్లనిచీర, చుక్కల్ని, వాటి దూరాన్ని కొలుస్తున్నాయా అన్న ట్టున్న ఆమె చూపులు తనని గమనించ లేదని తెలుసుకొని మరింత దగ్గరగా ఆమె అందాన్ని చూసేందుకు ముందు కొస్తున్న ఫణీంద్రపాదం ఎండుపుల్ల



మీద పడడంతో చిటుక్కుమన్న శబ్దం విని, చటుక్కున చూచి చపుక్కున తొట్రుపడుతూ కిందకు దిగి, వెళ్ళిపోబోయింది

"మణిగారూ ఆగండి నేను "

"మేస్టారి మేనల్లుడుగారు అవునా" సిగ్గుపడుతూ ప్రక్కనున్న మొక్క చిగుళ్ళు సుతారంగా కోసి, కొరుకుతూండిపోయింది.

"అరె ఎలా పరిచయం చేసుకుందామా అని కంగారుపడుతున్నాను. శ్రమ తగ్గించారు మీ కభ్యంతరం లేకపోతే అలాగే కూర్చోండి"

"ఎవరైనా చూస్తే బాగోదు. ఏమనుకోకండి!" ఓ అడుగేసింది.

"నా వ్యక్తిత్వం మీద ఏ మాత్రం నమ్మకమున్నా మీరు వెళ్ళవద్దు. నేను దుర్మార్గుణ్ని కాను మన అంతఃపురంలో మనల్ని శంకించేవారు లేరు పగలు మీరు కనబడరాయె ఏం చెయ్యను? ప్లీజ్ కూర్చోండి" ప్రతిమాలుతున్నట్టు వేడుకున్నాడు.

కరుణించిన దేవతలా కూర్చుండిపోయింది మణి

ఒకరి అనుభవాలు వొకరితో చెప్పుకుని స్నేహితుల్లా ఆప్తబంధువుల్లా కలిసిపోయారు.

తన మనసులో సందేహాన్ని అణచ లేకపోయాడు

"ఒంటరితనాన్ని ఎందుకు కోరుకుంటున్నారు. మిమ్మల్నిలా మీరే శిక్షించుకోవడమేం" బాధని పొదిగిన పలుకులతో అడిగాడు ఫణీంద్ర.

విశితంగా వొక్కసారిచూసి, తన

కథ తెలిసే అడుగుతున్నాడని గమనించింది కాబోలు,

"మా అమ్మ సంగతి మీరు వినే వుంటారు "

సూటిగా అనేసరికి కాదనలేక పోయాడు తలూపాడు.

"అమ్మ పూర్తిగా మారిపోయింది. మా చౌదరిబాబాయి కసి తీరలేదు. నాకు వచ్చిన సంబంధాలన్నీ చెడగొడుతున్నాడు

మేం చస్తే ఈ ఆస్తి కాస్తా తమకే చెందుతుందని దురాశ తన సుఖంకోసం నా భవిష్యత్తుని బలిపెట్టింది ఒకే ఇంట్లో వుంటున్నా మాటా మంతీ లేదు మామధ్య మా అమ్మముఖంలో ఆమె పాపపునీడలు నాకు ఆనుతుంటాయి ఎందుకో తనని క్షమించలేకపోతున్నాను నా కెదురుపడటానికి జంకుతోంది తన తప్పుకి తనే కుమిలిపోతోంది నాకు జాలెయ్యడం లేదు నేను దిక్కు లేనిదాన్ని." వెక్కి వెక్కి ఏడుస్తోంది, ఆవేశం పట్టలేక నాగమణి

నిర్ఘాంతపోయాడు ఫణీంద్ర

తనవంటి అపరిచిత వ్యక్తితో అర్ధరాత్రివేళ ఈ అపురూప సౌందర్యరాశి విస్పృహయగ రోదిస్తూంటే ఎలా వోదార్చాలో తెలియలేదు

"గతాన్ని గుర్తుచేసి బాధపెట్టాను. క్షమించండి " వ్యధిత హృదయంతో మరింత ఆర్తిగా అన్నాడు

"కాదు నా బాధ వినేందుకు ఎవరూ లేక గుండెల్లో పసులుతున్నాయి కన్నీళ్ళు మీకు చెప్పుకోవాలనిపించింది. మీ ముఖంలో మంచితనం మీ మాటలో ఔన్నత్యం నాకు గోచరించింది పొద్దుపోయింది వస్తానండి నమస్తే". కన్నీరు తుడుచుకొని వెళుతుంటే.

" మరి రేపు రాత్రికి ?" ఆత్రుతగా అన్నాడు గాలిలో చెయ్యిఫూపి తన గదిలోనికిపోయి తలుపువేసుకొంది


ఆమె సౌందర్యం, సౌకుమార్యం, మన్నన విజ్ఞానం కలబోసుకొని అనిర్వచనీయమైన ప్రేమ గుండె లోతుల్లోకి వురికి అతని శరీరాన్ని చైతన్యవంతం చేసి నూతనానుభూతిని కలిగించింది

తియ్యని కలగనాలని పడక మీద చేరాడు

'పెద్దమామయ్య ఇంటికి వెళితే తన పడుచు పదాతిదళాన్ని వుసిగొల్పి, పెళ్ళి తుపాకీ పేల్చి నా జీవితాన్ని గాయపరుస్తాడేమో ననుకొని ఇక్కడికి వస్తే ఈ కన్నె కలువతో నా మనస్సు తుమ్మెదలా చిక్కుకుందేం ?' అనుకుంటూనే నిద్రపోయాడు

మరునాటి సాయంత్రం తన సాహసాన్ని ఫణీంద్ర చెప్పగానే రజనీష్, "కొంపదీసి ప్రేమలో పడ్డావా గురూ. ఒళ్ళు జాగ్రత్త చౌదరికి తెలిస్తే పుటైపోతాడు " ఫక్కున నవ్వాడు

"ఈ వూళ్ళో పాతుకుపోయేవాడికి




భయంగాని, నాకేం? ఆ మణిని నేను ధరించక తప్పదు. రజనీషు చేతిని తీసుకుని వొట్టువేసి మరీ చెప్పాడు.

అదిరిపోయాడు. "మా మామకి తెలిస్తే నన్ను చంపేస్తాడు బాబ్బాబు. కుదురుగా ఇంటికి వెళ్ళిపో నాన్నా." బ్రతిమాలాడు.

అతడలా అనే కొలదీ ఫణీంద్రలో పట్టుదల పెరిగింది.

ఆ రాత్రి అదే నూతిగట్టుమీద అలరాజా కాంతిలో .

"మణీ. నా తండ్రి ఓ కాపు కూతుర్ని భార్య, పుత్రుణ్ణి నేనూ వుండగా పెళ్లాడి, వేరే కాపురం పెట్టి ఇప్పటికీ పిల్లల్ని కంటున్నాడు. మా అమ్మ ఆయన ముఖం చూసి పదిహేనేళ్ళయింది. నన్ను మా వాళ్ళు ఆస్తిపోగానే పెంచిం చారు. నా చదువుని చూసి ఇప్పుడు నన్నుమాత్రం పొగుడుతున్నారు కానీ వాళ్ల హేళనల్ని నేనూ, మా అమ్మ మరువం. మరో కులందాన్ని చేసుకున్నా నని కాదు నా బాధ తన భార్యని నిర్లక్ష్యం చేశాడే అని.

"మన ఇద్దరి జీవితాలు వొకేలా వున్నాయి మా అమ్మని వొప్పించి తీర్తాను" నిన్ను నేను పెళ్ళాడి తీర్తాను చటుక్కున ఆమె చేతిని తీసు కున్నాడు ఫణీంద్ర.

నాగమణి సున్నితంగా విడిపించుకొని, "ఫణిగారూ" మీ వంటి వుత్తములు కోరి చేసుకుంటానంటే నాలాటి అభాగ్యురాలు ఎంత సంతోషిస్తుందో మాటల్లో చెప్ప

లేను. కానీ నా వల్ల మీ తల్లికి విరోధు లౌతారేమోనన్న భయంతో ఒప్పుకోలేక పోతున్నాను. మన్నించండి. ఆ బాధ ఎలాంటిదో నాకు తెలుసు. తన చేతుల్లో ముఖాన్ని దాచుకొని విశ్శబ్దంగా విలపి స్తోన్న మణినిచూసి చలించిపోయాడు ఫణీంద్ర.

"మణీ! మా అమ్మ మనతోనే వుంటుంది. నా కామె హృదయం బాగా తెలుసు నన్ను కాదనలేదు. కానీ, నా ట్రైనింగయ్యేదాకా నువ్వు వోపిక పట్టాలి నాకోసం" ఆమె రెండుచేతులూ తీసుకొని ముద్దుపెట్టుకున్నాడు ఫణీంద్ర.

సిగ్గుతో చేతులు విడిపించుకొని చిన్నగా నవ్వుతూ లోపికి పారిపోయింది మణి.

వున్నన్నాళ్లూ రాత్రుళ్ళు కలుసు కున్నా, కౌగిలికి కాని, ముద్దుకిగాని అవకాశమివ్వకుండా మణి తన హద్దు దాటలేదు ఆ నిగ్రహమే ఫణీంద్రకి మరింత ఆకర్షణాపాత్రమై ఆమోద మైంది

పవిత్ర ప్రేమ అనురాగ తర్పణ మైన ఆవేశాల్ని అల్పతను దాహం అంచులకికూడా చేర్చలేక పోయింది.

శ్రీనివాసరావు ఇంటికి చేరుకున్నాక, రెండురోజులు గడిపి, తన ప్రేమసంగతి చెప్పకుండా మనసులో దాచుకొని తను వూరు వెళ్ళిపోతూ రజనీషువి మంచి మిత్రుడిగా ఆ గుట్టు దాచమని అర్థి ర్థించాడు ఫణీంద్ర.

నాగమణి గురించి అప్పుడప్పుడూ వుత్తరాలు వ్రాయమని చెప్పి ఫణీంద్ర బస్సెక్కాడు.

ఆనాడు పరీక్ష ఫలితాలు పత్రికల్లో ప్రకటింపబడ్డాయి. సెకండు క్లాసులో మంచి మార్కులతో ప్యాసయ్యాడు. బి యి డికి అప్లైచేసి సీటు సంపాదించి కాలేజీలో చేరాడు

సెలవులలో నాగమణిని కలుసు కుంటూ ప్రేమలతకి వూపిరులూదు తున్నాడు. ట్రైనింగు ప్యాసై పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుడయ్యాడు.

చిన్న మామయ్యకి ఉత్తరం వ్రాసి రప్పించాడు. తల్లికెదురుగా కూర్చుండ బెట్టి, తన ప్రేమని చెప్పి పెళ్ళి చెయ్య మని కోరాడు ఫణీంద్ర.

ఇద్దరూ వొప్పుకోలేదు తండ్రిలా పాడుపనిచేసి చరిత్ర పునరావృతం చేయ వద్దన్నారు. నయాన, భయాన చెప్పారు.

ఫణీంద్ర పట్టు వదలలేదు.

ఆలోచించి చెబుతానని శ్రీనివాసరావు తమ వూరుకి వెళ్ళగానే గజానందరావు చౌదరి తనకి గాని, తన వుద్యోగానికిగాని ముప్పుతెస్తాడని ఈ సంగతి చెవిని వేశాడు.

వ్యసనపరుడూ, మూర్ఖుడూ, సర్వ భ్రష్టుడైన బావమరదికి నాగమణినిచ్చి బలవంతాన పెళ్ళిచెయ్యడానికి నిశ్చ

యించుకుని ముహూర్తం పెట్టి గాయత్రీ దేవి తెలియపరిచాడు, చౌదరి.

ఆమె ఒప్పుకోనక మొండికేసింది. మళ్ళీ మాటాడితే గోడౌన్లో తిండితిప్ప ల్లేకుండా మాడ్చి చంపేస్తానని బెదిరించాడు.

నాగమణి దుఃఖాని కంతేలేదు.

రజనీషుకి శ్రీనివాసరావు భార్య ఈ విషయాలన్నీ చెప్పి మణిని రక్షించుకో మని ఫణీంద్రకి రాయమని సలహా ఇచ్చింది రజనీషు స్వయంగా వెళ్ళి చెప్పాడు

ఫణీంద్ర గాయత్రీదేవిని కలుసుకుని ఆమె అనుమతిస్తే ఆ రాత్రే మణిని తీసుకుపోతానన్నాడు. తల్లీ కూతురు ఒప్పుకోగానే టాక్సీకోసం దగ్గర్లోని పట్టణానికి తరువాత బస్సులో ఎక్కాడు.

శ్రీనివాసరావు, చౌదరి ఫణీంద్ర రాకని గమనించి, ఏదో ప్రయత్నం మీదున్నాడని గ్రహించారు.

టాక్సీలో వస్తున్న ఫణీంద్రకి వూళ్ళోకి రాగానే వో శవాన్ని తీసుకొని చాలామంది వొస్తున్నారు వాళ్ళలో గజానందరావుని చూడగానే చవిపో యింది 'నాగమణి' కాబోలని విపరీతంగా ఏడ్చేశాడు. టాక్సీ ఆపించాడు. వాళ్ళు మరో వీధిలోంచి పోగానే వొకాయన్ని దారిలో పోతుండగా ఆపి డ్రైవర్ని అడగమన్నాడు.

"కూతురికి అన్యాయం జరిగిపో కొందని చూడలేక గాయత్రమ్మ నూతిలో దూకి చచ్చిపోయింది. బాబూ. ఆళ్ళ వుసురు తగిలి ఈ చౌదరి మట్టైపో తాడు। శపిస్తూ వెళ్ళిపోయాడు ఆ తాత'

మానసికంగా తేరుకొని గేటు దగ్గరున్న ఇద్దరు పెద్దలు ఆగమన్నా ఆగక, శ్రీనివాసరావు అడ్డు వచ్చినా తోసేసి మరో ఇద్దరి ప్రాణాలు నిలుపునా పోవడానికి ఇష్టమయితే ఆపండి లేదా తప్పుకోండి నాగామణిని చెయ్యిపట్టుకని తీసుకుపోయి టాక్సీలో కూర్చొబెట్టు కున్నాడు ఫణీంద్ర

టాక్సీ హెడ్ లైట్ల కాంతిలో వాళ్ళ కళ్ళకు మసకలు కమ్మాయి.

ఇంటి తలుపులు కొట్టాడు ఫణీంద్ర. తలుపు తెరిచిన విశాలాక్షి కొడుకు ఆవేశాన్ని ప్రక్కనున్న బంగారు బొమ్మనిచూసి విశ్చేష్టురాలైంది "అమ్మా! దీవిస్తావా లోపలికి వస్తాం. నా ముఖం చూడనంటావా? వెళ్ళిపోతాం చెప్పు!, తనకంత ధైర్యం ఎలా వచ్చిందా అని తనే ఆశ్చర్యపోతుండగా విశాలాక్షి నూతన దంపతులకి దిష్టితీసి, దీవించింది.

"అమ్మా కోడలా. నీ మడీ, ఆచారమూ చాదస్తంలో నన్ను మించి పోయావుస్మీ! తల్లి మాటలకి మరునాడు మరింత విభ్రాంతపోయాడు ఫణీంద్ర.